తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

మంగళవారం

21 ఏప్రిల్ 2026




## ప్రజావాణి పెండింగ్ ఫైళ్ల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- ప్రజావాణిలో 126 దరఖాస్తుల స్వీకరణ.**
**- ప్రజావాణిలో గైర్హాజరైన అధికారులకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ ఆదేశాలు**
**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ**



**మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 20 (జనంసాక్షి);** ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సి.యం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచకూడదని వాటి పరిష్కారానికి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, జడ్చర్ల మున్సిపాలిటీ, భూ సర్వే ఓ ల్యాండ్ రికార్డ్స్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖల వద్ద ఉన్న సి.యం. ప్రజావాణి పెండింగ్ ఫైళ్ళ గురించి ప్రస్తావించారు. వాటిని ఎందుకు పిండిలో ఉంచారని సంబంధిత అధికారులను అడిగారు. సమస్యలు ఏమైనప్పటికీ వాటికి పరిష్కరించేందుగు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని, ఆదేశించారు. అలాగే జిల్లాలో నిర్వహిస్తున్న జనాభా గణనకు సంబంధించిన ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని, అధికారులు సెన్సస్ పోర్టల్ లో వారికి-వారు లాగిన్ చేసుకొని, వారి సొంత వివరాలను నమోదుచేసి జనాభా గణనలో ఎన్యూమరేట్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని కొందరు అధికారుల వ్యవహారాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి అమలు చేస్తుందని, దీనిని ఆషామాషీగా తీసుకోవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ఎవ్వరికి మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజావాణిలో మున్సిపల్, జిల్లా సంక్షేమం, భూ-సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, గనులు, కాలుష్య నియంత్రణ తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 126 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, జెడ్.పి సి.ఈ.ఓ,ఇన్‌చార్జ్ డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి ఆర్.డి ఓ నరసింహులు, వివిధ శాఖ జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ అంశాలకు ప్రథమ ప్రాధాన్యత..

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- నియోజకవర్గస్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం**



**పటాన్చెరు ఏప్రిల్ 20(జనంసాక్షి) :** ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుద్ధ్యం అంశంలో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జలమండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు. బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్లూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని. అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్ లో ఎస్టిపి కోసం కేటాయించిన 10 ఎకరాల భూమిని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరనున్నట్లు తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారం కోసం న్యూ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామాలలోని గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల అనుమతుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని.. నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## మెదక్
## అదనపు ఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 20 (జనంసాక్షి):** జిల్లా పోలీసు శాఖలో కీలక మార్పు చోటుచే సుకుంది. భద్రాచలం ఏఎస్పీగా విధులు నిర్వ హిస్తున్న విక్రాంత్ కుమార్ సింగ్ మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయనను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన)గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 బ్యాచ్కు చెందిన యువ ఐపీఎస్ అధికారి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా ఈ నియామకం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు శాఖాపరమైన పరిపాలనలో ఆయన తన అనుభవాన్ని వినియోగించనున్నారు. ఆయన ఉత్తర ప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లాకు చెందినవారు. విక్రాంత్ కుమార్ సింగ్ తండ్రి జస్టిస్ సుశీల్ కుమార్ సింగ్ (ఆయన అల హాబాద్ హైకోర్టులో మాజీ న్యాయమూర్తిగా సేవలు అందించారు). తల్లి రీటా సింగ్ సోదరులు న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థానాల్లో ఉండగా, ఆయన మాత్రం ఐపీఎస్ అధికారిగా ప్రజాసేవను ఎంచుకున్నారు.

**బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ :**

మెదక్ జిల్లాకు అడిషనల్ ఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీస్ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గార్డ్ ఆఫ్ ఆనర్‌ను స్వీకరించారు. అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. ప్రజల భద్రత, చట్టసంరక్షణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

## పాలీసెట్ దరఖాస్తు గడువు పొడగింపు

**నంగునూరు, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** పాలిసెట్ దరఖాస్తు గడువు ఈనెల 22వ తేదీ వరకు పొడిగిస్తూ పాలిసెట్ 2026 కన్వీనర్ ఉత్తర్వులు జారీ చేశారని రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ఈ నెల 22వ వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్.ఎస్.సి. పరీక్షలు రాసిన విద్యార్థులు తమ హాల్ టికెట్, కుల ధ్రువపత్రం, ఆధార్ కార్డు, ఉపయోగిస్తున్న ఫోన్ నంబర్(ఓటీపీ కోసం)తో ఆన్ లైన్లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.250లు, ఇతరులు రూ.500ల రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. అంతర్జాల కేంద్రాలలో దరఖాస్తు చేస్తే ఆన్లైన్ ఛార్జీలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు రాజగోపాల పేట పాలిటెక్నిక్ కు వస్తే కేవలం రిజిస్ట్రేషన్ రుసుము మాత్రమే తీసుకుని ఉచితంగా(అంతర్జాల ఛార్జీలు మినహాయించి) దరఖాస్తు నమోదు ప్రక్రియను ఆన్లైన్లో చేసి వెంటనే హాల్ టికెట్ డౌన్లోడ్ చేసి ఇస్తామన్నారు.

## బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం

**- కలెక్టర్ ప్రతీక్ జైన్**



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** కుల, మత, లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. విశ్వగురు బసవేశ్వరుని జయంతినిపురస్కరించుకొని సోమవారం ప్రజావాణి హాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో. అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,బి.సి.వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, పలువురు జిల్లా అధికారు లు, వీరశైవ సంఘం నేతలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు తో కలిసి ఆయన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ వారం వివిధ సమస్యలపై మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి లో మన జిల్లాకు సంబంధించి మొత్తం 111 ఆర్జీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మూఢాచారాల నుండి కాపాడిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరులు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** సమాజంలో మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడిన మహనీయుడు మహాత్మా బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. సోమవారం మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి మహాత్మా బసవేశ్వర కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. లింగవివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. లింగాయత ధర్మం స్థాపించి చిరుప్రాయంలోనే శివపురాణం గాథలను అవగతం చేసుకున్న మహనీయుడని కొనియాడారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, డివైస్వో సుధీర్ రెడ్డి, లింగాయతుల సంఘం నాయకులు, వీరశైవ మహాసభ నేతలు,నవీన్ విజయ్, బసవరాజు, వరప్రసాద్, రవి కుమార్, శివరాజ్, మల్లికార్జున్,ఆధికారులు పాల్గొన్నారు.

# వరికొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- మహ్మదాబాద్ మండల్ ఏపిఎం.నిర్మల రెడ్డి**



**మహమ్మదాబాద్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** వరి కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఏపీఎం నిర్మల రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు.సోమవారం నాడు మండలంలోని, గాధిర్యాల్ జూలపల్లి, వెంకటరెడ్డి పల్లి,కంచంపల్లి, మహమ్మదా బాద్, చౌదర్పల్లి, గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను 6గ్రామాల సర్పంచులు, ఏపిఎం నిర్మల రెడ్డి,ఏఓ నరేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.ఎం నారాయణ, ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఏపీఎం నిర్మల రెడ్డి. మాట్లా డుతూ..రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండల వ్యాప్తంగా 6,గ్రామాలలో గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి ఒక రైతు వరి కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకొని, ఒక కింటల్ కు సన్నవడ్లుకు ప్రభుత్వమిచ్చే 500 బోనస్‌ను లబ్ధిపొందాలని అన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి పల్లి సర్పంచ్, రామకృష్ణ, జూలపల్లి సర్పంచ్ పద్మ నర్సింలు, గాధిర్యాల్ సర్పంచ్ టీ మాణిక్యమ్మ, గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**మక్తల్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యాసంవతరానికి డీగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకోసం అర్హులైన విద్యార్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డిగ్రీ అన్‌లైన్ సేవలు (దోస్త్) విధానం ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ ఏప్రిల్ 15 నుండి మే7 వరకు కొనసాగుతుందని, అనంతరం వెబ్ ఆప్షన్స్ సమోదు ఏప్రిల్ 30 నుండి మే 8 వరకు జరుగుతందని తెలపారు. తమ కళాశాలలో బి.ఏ, బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్) బి.జడ్‌సి, యం.పి.సి మరియు యం.పి.సి.ఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ఓబిసి విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ సౌకర్యం కలదు. విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి కలదు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ ట్రైనింగ్, కెరీర్ గైడెన్స్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మంచి అవకాశాలను కల్పస్తూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకోసం కళాశాలలోని దోస్త్ సేవాకేంద్రాన్ని 8374374053 ద్వారా సంప్రదించాలని వారు తెలపారు.

# బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** కుల,మత,లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడిఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# షేక్ పల్లిలో చలివేంద్రం ప్రారంభం



**ఎర్రవల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** ఈ సంవత్సరం వైశాఖమాసం వేసవి తాపం నేపథ్యంలో ఉపశమనం కోసం ఎర్రవల్లి మండలం, షేక్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. గ్రామ ప్రజల, రహదారిపై వెళ్లే ప్రజల దాహార్థిని తీర్చేందంకు షేక్‌పల్లి బస్టాండ్ దగ్గర మట్టికుండలో, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛమైన నీటినందించాలని చల్లటి మినరల్ వాటర్‌తో తమ గ్రామంలో సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ ఆదేశాల మేరకు గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యుల సమక్షంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ఉద్దేశించి రవీందర్ రెడ్డి ప్రసంగించారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయి, ప్రారంభంలోనే 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుంది. ముందు ముందు ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది. పనికి వెళ్ళిన ప్రజలు ఒంటిగంటలోపే ఇళ్ళకు చేరుకోవాలని మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రాఘవేంద్ర,ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు జి కాంతారెడ్డి, రామిరెడ్డి, పంచాయతి సిబ్బంది కృష్ణారెడ్డి,ప్రభు,సురేష్ పాల్గొన్నారు.

# స్కాలర్స్ విద్యార్థులను సన్మానించిన మంత్రి జూపల్లి కృష్ణారావ్




**వనపర్తి బ్యూరో 20 ఏప్రిల్ (జనంసాక్షి) :** ఇటీవల విడుదలైన ఐ.పి.ఈ - 2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ, ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన, వనపర్తి స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులును తెలంగాణ రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ్,శాలువాలు కప్పి అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులను నుద్దేశించి మంత్రి మాట్లాడుతూ జరగబోయే మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మొదలైన ప్రవేశ పరీక్షలకు కూడా శ్రద్ధగా చదివి ర్యాంకులు సాదించాలని, తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తేవాలని చెప్పారు. ఈ సందర్భంగా స్కాలర్స్ కళాశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు. ద్వితీయ సం బైపిసి లో బి. మహాలక్ష్మి 993 మార్కులు, అలీషాసాజి- 992, సుస్మిత - 991, బాంధవి - 990 మార్కులు ద్వితీయ సం ఎంపీసీ లో కె.నర్మద- 992, కె.శిరిష - 991 మార్కులు ప్రథమ సం బైపిసిలో డి. పల్లవి - 437, నిమ్ర అఫ్సిన్- 437, బి. అక్షయలక్ష్మి - 436, భవ్య శ్రీ- 434, కే.యామిని - 434, సాత్విక- 434, కె.రాజేష్ - 434 మార్కులు ప్రథమ సం ఎంపీసీ లో ఎ. బన్ని- 463 మార్కులు, జి. హర్షిత 462, శ్రీవర్షిని - 462, దివ్యశ్రీ - 460, మార్కులు ప్రథమ సం సి.ఈ.సిలో ముస్కన్ 406 మార్కులు ఈ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ పి.జగదీశ్వర్, డాక్టర్ జి. వరప్రసాదరావు,డాక్టర్ బి. నాగేశ్వర్రెడ్డి, డాక్టర్ ఎల్.సత్యనారాయణరెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ. శ్రీధర్, బి. మధుసూదన్ గుప్త , జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గోవర్ధన్ సాగర్ , కొల్లాపూర్ మున్సిపాలిటి వైస్ చైర్మెన్ రహీమ్బాష పాల్గొన్నారు.

# మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి సదుపాయం

**- ప్రారంభించిన స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



**మక్తల్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులు, సహాయకుల కోసం తాగునీటి సౌకర్యంకు గాను వాటర్ మిషన్ ను స్థానిక వార్డకౌన్సిలర్ల అల్కూరి పావని ప్రారంభించారు. సోమవారం రోజు ఆస్పత్రిలో దాత అక్కల రాకేష్ సహకారంతో దాదాపు 30 వేల రూపాయల విలువైన మంచినీటి సదుపాయం అందించే మిషన్ ను ఆసుపత్రి ఇన్చార్జ్ డాక్టర్ వినీతతో కలిసి అల్కూరిపావని అందుబాటులోకి తీసుకొచ్చారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సమయంలో తీవ్ర ఉక్కపోతల నడుమ ఆసుపత్రికి వచ్చే ప్రజల కోసం మంచినీటిని అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా దాత అక్కల రాకేష్ ముందుకు వచ్చి వాటర్ మిషన్ అందించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా అక్కల రాకేష్ ను ఆసుపత్రి సిబ్బందితో కలిసి శాలువా కప్పి సత్కరించారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రాబోతుందని, మరిన్ని అత్యాధునిక సదుపాయాలు ఆ ఆసుపత్రిలో మక్తల్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వస్తాయని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యం

**- బడిబాట ప్రారంభించిన సర్పంచ్ మంజుల శ్రీనివాస్**



**ఉర్కొండ ఏప్రిల్ 20 (జనంసాక్షి) ;** మండల కేంద్రంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ మంజుల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామప్రజలు సహకరించాలని అన్నారు. విద్య కోసం తెలంగాణ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. ఎంతో శ్రమతో విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా పాఠశాల నిర్మాణం ఏర్పాటు చేశామని దానిని అందరు వినియోగించుకుని పెద్ద సంఖ్యలో పాఠశాలలో విద్యార్థులు నమోదు చేయాలని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకి మంచి నైపుణ్యం గల ఉపాధ్యాయులు కలిగిన పాఠశాల మరియు వనరులను వినియోగించుకోవాలని ఊరి ప్రజలకు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ఆనంద్ మాట్లాడుతూ పూర్తి అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం, చక్కని తరగతి గదులు, సౌకర్యవంతమైన టాయిలెట్లు, మంచి సాంకేతిక కలిగిన డిజిటల్ తరగతులు ఉన్నాయనీ అవకాశం విద్యార్థులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పోలే రాజు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ మ్యాకల శీను, గ్రామ పెద్దలు, పాఠశాల హెడ్మాస్టర్ ఆనంద్ గారు మరియు పాఠశాల సిబ్బంది శ్రీశైలం, జగదీష్, సురేష్, పర్వతాలు, ఇబ్రహీం, సరళ, స్వస్తిత, నవనీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేదోడి సొంతింటి కల సాకారం

**- మార్కెట్ చైర్మన్ శివారెడ్డి**



**నారాయణపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదోడి సొంతింటి కల సాకా రం అవుతున్నదని నారాయ ణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ .సదా శివారెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సహకారంతో నారాయణ పేట మండల పరిధిలోని బైరం కొండ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాంపురం శివారెడ్డి ,నాయకులు సిద్దిరాంరెడ్డి, వెంకట్ రెడ్డి, ధర్మోజీ, సాయి, బాబు గ్రామస్తులు నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలో సంతోషంగా జీవించాలని ఆకాం క్షించారు.

## స్కూల్ అడ్మిషన్లపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమం

**కేటీదొడ్డి: ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా గువ్వలదిన్నె మరియు వాగుతాండ గ్రామాలలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ నందిన్నె ఉపాధ్యాయ బృందం సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మండల విద్యాశాఖ అధికారి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచడమే లక్ష్యంగా తల్లిదండ్రులకు, విద్యార్థులకు పాఠశాలలోని వసతులు మరియు విద్యా బోధనపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై కలెక్టర్‌కి ఫిర్యాదు



**అయిజ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** అయిజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు ఫీల్డ్ అసిస్టెంట్ మురళీకృష్ణ పై ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేసిన బాబూజీ, చక్రవర్ధనరెడ్డి, గ్రామస్తులు. గత ఐదు సంవత్సరాలుగా అనేక పర్యాయాలుగా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకవడం లేదని తెలిపారు. ఎంక్వయిరీకి వచ్చిన అధికారులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారంటూ ఆరోపించిన గ్రామస్తులు. ఫీల్డ్ అసిస్టెంట్ అనుచరులతో వచ్చి ఫిర్యాదు దారులను బెదిరిస్తున్నారని వారు తెలిపారు. పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి నిధులు కాజేసిన ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

## కో- ఆప్షన్ అభ్యర్థులు నామినేషన్ల దాఖలు

**అయిజ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కో-ఆప్షన్ సభ్యత్వాల కోసం పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉత్సాహంగా దాఖలు చేశారు.మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు మరియు స్థానిక కౌన్సిలర్ల సమక్షంలో అభ్యర్థులు నాగన్న గౌడ్, సువర్ణ మల్లికార్జున్ రెడ్డి, మౌలా, కటిక సహరాబీ బీ మరియు కటిక శంషాద్ బేగం తమ దరఖాస్తు పత్రాలను మున్సిపల్ కమిషనర్ సైదులుకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సైదులు మాట్లాడుతూ.. అభ్యర్థుల నుంచి అందిన నామినేషన్ పత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలిస్తామని, తదుపరి ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



## రైతులు విశిష్ట కార్డు తీసుకోవాలి : మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**వీపనగండ్ల, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హులు కావడానికి విశిష్ట గుర్తింపు కార్డు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 11 సంఖ్యలు గల విశిష్ట కార్డు రైతులు తీసుకోవడం వలన చాలా లాభాలు ఉన్నాయని అన్నారు.మండల పరిధిలో 13387 ఉండగా 10110 రైతులు నమోదు చేసుకున్నారని ఇంకా 3277 రైతులు నమోదు చేసుకోవాలని అన్నారు. విపత్తు సమయంలో రైతులు పండించే పంటకు నష్టం జరిగితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులు అవుతారని అన్నారు.

## ఊరు స్థలం ఊరికే

**- తమ గ్రామంలోని మిగిలిన స్థలం గ్రామ అవసరాలకే**
**- గ్రామ యువజన క్రీడలకు ఆ స్థలానికి కేటాయించాలి**
**- ఒక గ్రామ కంట భూమిని ఇంకొక గ్రామానికి ఎలా కేటాయిస్తారు**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** ధరూర్ మండలం జూరాల బ్యాక్ పార్ట్‌తో ఏర్పాటు చేసిన నెట్టెం పాడు పథకంలో భాగంగా ర్యాలం పాడు రిజర్వాయర్‌లో ముంపుకు గురైన ర్యాలంపాడు పునరావాస కేంద్రాన్ని పక్క గ్రామంమైన ఓబులోనిపల్లి శివారులో పునరావాస కేంద్రంలో భాగంగా ఓబులోను పల్లె గ్రామానికి కేటాయించిన స్థలాన్ని ఆ గ్రామ అభివృద్ధికై అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్యాలయం, పాఠశాల, గ్రామ యువజన క్రీడల మైదానంగా ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కొందరు అధికారులు పునరావాస గ్రామమైన వారికి ఈ స్థలం కేటాయించడం తగదని పునరావాస కేంద్ర నిర్మాణ అధికారులకు పలుమార్లు చెప్పిన ప్రయోజనం లేదని, జిల్లా అధికారులకు ఆ స్థలాన్ని కాపాడాలని,పునరావాస గ్రామానికి ఆ స్థలం కేటాయించాలని కొందరు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకొని ఓబులోని పల్లె గ్రామానికి మరిన్ని మెరుగైన వసతులు ఆ స్థలంలో ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం



**గద్వాల 20 (జనంసాక్షి) :** కుల, మత, లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడీఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాల కతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 04 ట్రాక్టర్ల పట్టివేత

**మక్తల్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని బూత్పూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. పట్టుకున్న 4 ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, ట్రాక్టర్ యజమాని, డ్రైవర్లు పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# రైస్‌టెక్ ఇండస్ట్రీయల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





**ధరూర్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) ;** గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల పరిధిలో చింతరేవుల గ్రామ సమీపంలో శ్రీ భీమరాయ రైస్ టెక్ ఇండస్ట్రీయల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథి ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ భీమరాయ రైస్ టెక్ ఇండస్ట్రీయల్ పూజా కార్యక్రమం లో పాల్గొని స్విచ్ఆన్ చేసి రైస్‌మిల్లు ఓనర్స్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గారికి మిల్లు యజమాని మాజీ సర్పంచ్ శిల్పా ప్రభాకర్ గౌడ్ శాలువా కప్పి ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# ఘనంగా విశ్వగురు బసవేశ్వర జయంతి వేడుకలు



**కృష్ణ, ఎప్రిల్ 20 (జనంసాక్షి) :** మండలం హిందూపురం గ్రామంలో 893వ విశ్వ గురు బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .నేరడగం పంచమ సిద్ధలింగ మహాస్వాములు, చేగుంట క్షిర లింగేశ్వర స్వామిజి అధ్వర్యంలో, మాజి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, గురుజాల్ శివరాజ్ పాటెల్, సర్పంచులు మాజీ సర్పంచులు, వివిధ గ్రామ ప్రజలు పాల్గొని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి కాయ కర్పూర, హారతులు సమర్పించి పూజలు నిర్వహించారు.సమాజానికి సన్మార్గం చూపిన బసవేశ్వరుని ఆశీస్సులు,ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని రైతులు పండించే పంటలు బాగా పండాలని ఆరోగ్య ఐశ్వర్యములు నిండు నూరేళ్ళు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

# మానవత్వం చాటుకున్న కర్రోళ్ల భాస్కర్



**రేవల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** గోపాలపేట గ్రామానికి చెందిన గొల్ల పెద్ద బుచ్చన్న తండ్రి రాములు ఇంటికి వెళ్లుతూ ప్రమాద వశాత్తు బైక్ పై నుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటు నుండి వస్తున్న గోపాల్ పేట సర్పంచ్ భర్త కర్రోళ్ల భాస్కర్ విషయాన్ని గమనించి ప్రమాదా నికి గురి అయిన పెద్ద బుచ్చన్నను తన స్వంత వాహనంలో వనపర్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో అడ్మిట్ చేయించారు. అలాగే కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**- మార్కెట్ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న**
**- రాంపూరులో బీఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**చేర్యాల ఎప్రిల్ 20 (జనంసాక్షి) :** దళారులను నమ్మి మోసపోవద్దని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామం లో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ శెట్టె కొమురయ్య తో కలిసి ప్రారంభించారు. రైతులు నేరుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం ఆంజనేయులు, ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, ఐకెపి సీఏలు, రైతులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు చంద్రబాబు..

**- రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్**



**పెబ్బేరు ఏప్రిల్ 20 (జనంసాక్షి):** క్రమశిక్షణకు మారుపేరు నారా చంద్రబాబు నాయుడు అని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలను పెబ్బేరు లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కే. రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. సోమవారం పెబ్బేరు విరంపెట ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేయించి కేక్ కట్ చేశారు .
ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల పల్లెటూరులో జన్మించి, ప్రతిభ, పట్టుదల, దూరదృష్టితో రాష్ట్ర రాజకీయాలనే కాకుండా దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి ఎదగడం గర్వకారణమని అన్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన సంస్కరణలు, అభివృద్ధి దిశగా చేసిన కృషి వల్ల కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నిండాయని ప్రపంచ స్థాయిలో “చంద్రబాబు” అనే పేరు ఒక విశ్వసనీయమైన బ్రాండ్‌గా నిలిచింది అనడంలో అతిశయోక్తి అన్నారు. విజయపరంపర ఇలాగే కొనసాగుతూ, రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి, దేశంలో ఆదర్శ నాయకుడు గా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రవీందర్, నాగేంద్రం యాదవ్, తిరుమలేష్, రాజు శెట్టి, ఖాయుమ్, జానీ, వడ్డే రామకృష్ణ, పరుశురాం, నాగరాజు, సత్యం, బాలరాజు, మురళి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన రేవల్లి మండల బిజెపి నాయకులు



**రేవల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లో ఎంపీ కార్యాలయంలో సోమవారం రేవల్లి మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో రేవల్లి మండలం పాత తండా గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో తండా ప్రజలకు కొన్ని హామీ ఇవ్వడం జరిగింది. బిజెపి నాయకులు ఇచ్చిన హామీని కేంద్ర నిధులతో గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసేందుకు ఎంపీ నిధుల ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. రేవల్లి మండలంలో ఒకటే గ్రామపంచాయతీ తాండగా ఉందని ఎంపీ బండి సంజయ్ కి వివరించారు. ఇందుకు బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలునాయక్, గిరిజన మోర్చా వనపర్తి జిల్లా నాయకులు తిరుపతి నాయక్, పాండు నాయక్ పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే చిన్నారుల, బాలింతల ఆరోగ్యం పదిలం



**వెల్దండ ఏప్రిల్ 20 (జనంసాక్షి):** పౌష్టిక ఆహారంతోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్వాడి సూపర్వైజర్లు సరితా రెడ్డి, అరుణ అన్నారు. సోమవారం వెల్దండ మండలం కేంద్రంతో పాటు, నారాయణపూర్ తండాలో పోషణ్ పక్వాడ, గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యం కోసం పౌష్టికాహారం చాలా ముఖ్యమని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పరిశుభ్రత, సమతుల్యం, ఆహారం, తల్లి - శిశు సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం లక్ష్యమని అంగన్వాడి సూపర్వైజర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్రి, ఉపసర్పంచ్ నరేష్, అంగన్వాడి టీచర్లు మాసమ్మ, మెర్లిన్, శివ నీల మణెమ్మ, చంద్రకళ , జయ, చిన్ని, సరోజ, విజయ, కుమారి, జ్యోతి, శ్రావణి, కమల, లక్ష్మి, ఆయా సరిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**



**శివ్వంపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన మరికంటి అశోక్ ప్రశాంతి ఎనిమిదో వార్డు సభ్యులు దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని ఇటీవల పూర్తి చేసుకున్నారు. సోమవారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమానికి సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గృహప్రవేశంలో పాల్గొన్నారు. దంపతులు ఇరువురికి ఆమె పట్టు వస్త్రాలు పెట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందనీ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి మన్నె నర్సింలు, మాచి నూరి శ్రీశైలం యాదవ్, సింగిరెడ్డి రాజిరెడ్డి, సింగిరెడ్డి అంజిరెడ్డి, గ్రామ అధ్యక్షులు బోయిని రవీందర్ యాదవ్, సిరిపురం నాగభూషణం, సిరిపురం కృష్ణ, బోయిని నాగరాజు, వార్డు సభ్యులు వరలక్ష్మి, రాములు, ఈట బోయిన మల్లేశ్, బొల్ల బిక్షపతి, ప్రముఖ వ్యాపారవేత్త వైన్స్ బొమ్మల సత్తయ్య, వెంక్యా తాండ సర్పంచ్ బానోత్ వినోద్, నాయకులు మురళీధర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నీలిపల్లిగ్రామంలో సోమవారం ఇందిరమ్మ నూతనగృహప్రవేశంనుఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. కావలిమాధవి ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే ప్రారంభించారు. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అంద జేశారు. నీలి పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ ఛైర్మెన్ తిమ్మారెడ్డి,వైస్ ఛైర్మెన్ శంకర్, నాయకులు వెంకటన్న, నరేందర్, మధునాయకి, ప్రవీణ్, ఏలేషు, అంజనేయులు,శేఖర్ రెడ్డి, మధు రెడ్డి,పరశురాముడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో బసవ జయంతి వేడుకలు



**మల్దకల్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మండల పరిధిలోనిపెద్దపల్లి గ్రామంలో సోమవారం బసవ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ఆయన చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసినివాళులర్పించారు. శివుడు ఒక్కడే,అన్ని కులమతాలు ఒక్కటే అన్న నినాదం చెప్పింది బసవేశ్వరుడే ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,వీరశైవ లింగాయితులు పరమేశ్వరయ్య,పంపయ్య, రాజశేఖర్,రమేష్, నాగశివుడు, జగదీశ్,చంద్రన్న, నగేష్,విశ్వనాథ్,మునింద్ర,వీరేష్,వెంకటేశ్వర్లు,గ్రామస్తులు శివన్న,నర్సింహా,అంజి, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ బీసీ కాలనీలో 11 ఏళ్ల తాగునీటి కష్టాలకు మోక్షం

**-నూతన పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ మద్దిలేటి**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గత 11 ఏళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు SBM (G) నిధులతో సర్పంచ్ ముంత మద్దిలేటి నూతన పైప్‌లైన్ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ పైప్‌లైన్ పనులను త్వరలోనే పూర్తిచేస్తామని, ఇది పూర్తయితే బీసీ కాలనీలోని వందలాది కుటుంబాలకు నీటి కష్టాలు తొలగిపోతాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, స్థానిక వార్డు మెంబర్లు మన్నెమ్మ బాలచంద్రయ్య, కోమారి రాముడు, స్థానిక నాయకులు పసుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల సీజ్



**కేటీదొడ్డి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మండల పరిధిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్థానిక పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అనుమతులు లేకుండా నందిన్నె గ్రామానికి చెందిన వ్యక్తులు మట్టిని తరలిస్తుండటాన్ని గుర్తించి, వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ.. పట్టుబడిన ట్రాక్టర్లను తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు వెల్లడించారు. మండలంలో ఎవరైనా అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పేటలో అంగరంగ వైభవంగా బసవేశ్వర జయంతి వేడుకలు



**నారాయణపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బసవేశ్వర మంది రంలో సోమవారం బసవేశ్వర జయంతి వేడుకలు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త బుసయ్య స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బసవేశ్వర జయంతి సందర్భ మును పురస్క రించుకోని నారాయణపేట సరాఫ్ బజారులో వెలసిన శ్రీ బసవేశ్వర వీరభద్ర స్వామి వారి ఆలయములో శ్రీవారికి ఉదయము రుద్రాభిషేకము,అష్టోత్రము, మహా మంగళ హారతి, నివేధన జరిపారు. 10 గంటలకు శ్రీ వారి ఆల యంలో పతాకావిష్కరణ చేశారు. ఉదయం 11: 30లకు బసవేశ్వరుని డోలారోహ ణము కనుల పండుగలా జరిపారు. సాయంత్రము 6 గంటలకు శ్రీవారి చిత్రపటముతో కాడేద్దుల జతలతో ఊరేగింపు ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో వీర శైవ భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టము పరిరక్షణ కమిటీ

**అమరచింత (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన కావలి విజయ్ నీ సమాచార హక్కు చట్టం జాతీయ అధ్యక్షులు శ్రీ జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారం జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా వనపర్తి జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలకు అరువులుగా గుర్తిస్తూ రాష్ట్ర కార్యదర్శిగా స్థానం కల్పిస్తూ అమరచింత పట్టణానికి చెందిన కావలి విజయ్‌కి రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**గట్టు ,ఏప్రిల్ 20 (జనంసాక్షి);** గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే గారికి ఆర్య వైశ్య సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, ఆర్యవైశ్య సంఘం గద్వాల పట్టణ అధ్యక్షుడు, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, గట్టు మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, మోహన్ గౌడ్, రాముడు, రాజప్ప గౌడు, గోవిందు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## కారు బోల్తా పలువురికి స్వల్ప గాయాలు



**రాజాపూర్ ఏప్రిల్ 21,(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని సబ్ రోడ్డులో జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. హైదరాబాదు వైపు నుండి జడ్చర్ల వైపు వెళ్తున్న కారు ముందు వెళ్తున్న మరో కారణం ఢీకొనడంతో కారు రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాద ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. రాజాపూర్ ముఖ్య కూడలిలో పైవంతెన పనులు ప్రారంభం అయినప్పటి నుండి, నిత్యం ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరిగిందని, ఇప్పటివరకు పదుల సంఖ్యకు చేరిన ప్రమాదాలు చూసి రోడ్డు విస్తరణ, పైవంతెన పనులు త్వరత్వరగా చేయాలని రాజాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు బీజేపీ వైపే

**- మాజీ ఎంపీటీసీ బలరాంరెడ్డి**



**మక్తల్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు ఎన్నికసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా కూడా ప్రజలు బీజేపీ వైపే నిలిచి, తమ అభ్యర్థి ఎరుకలి సత్యమ్మను ఆశీర్వదించి గెలిపించారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సంద ర్భంగా గత ఫిబ్రవరిలో తమ అభ్యర్థి మహా దేవప్ప పై కాంగ్రెస్ నాయకులు కొందరు తీవ్ర వేధింపులకు గురి చేయడంతో ఆయన అవమాన భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్నారు. అతని స్థానంలో భార్య సత్యమ్మ పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతో కుట్రలు చేశారన్నారు. అయినప్పటికీ తమ అభ్యర్థి గెలుపును ఆపలేకపోయారన్నారని మాజి ఎంపిటిసి బలరాం రెడ్డి అన్నారు.

## యువకుడి పై ఫోక్సో కేసు నమోదు

**చిన్నంబావి ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** చిన్నంబావి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు అదే గ్రామంలో వరసకు మరదలు అయ్యే మైనర్ బాలికను లోబరుచుకుని అత్యాచారం చేశారని ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## కోనేటిలో పడి వ్యక్తి మృతి



**రేవల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండలంలోని రాంనగర్ కాలనీకి చెందిన గగనం శీను (31) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కోనేటిలో పడి మృతి చెందిన సంఘటన గోపాల్ పేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన గగనం శ్రీను తండ్రి లక్ష్మయ్య, (31), వృత్తిరీత్యా కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడు. గత ఐదు సంవత్సరాలుగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో భార్య మంజులతో తరచూ గొడవలు జరుగుతుండేవి. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రెండు నెలల క్రితం భార్య తన కుమారుడితో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. శీనుకు అప్పుడప్పుడు ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) వస్తుండేదని, మద్యం మత్తులో స్నానానికి వెళ్లి ఫిట్స్ రావడం వల్లనో లేదా ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయి ఉండవచ్చని తండ్రి లక్ష్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కొడుకు మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## ఎల్ఐసి ఏజెంట్ ధరెప్ప ఇకలేరు



**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ కి చెందిన అల్లపాడు గ్రామ ఏజెంట్ దరెప్ప వారి ఇంటిలో సోమవారం తెల్లవారుజామున మరణించారు. బ్రాంచ్ ఆఫీసులో ఆయన చిత్రపటానికి ఎల్ఐసి ఏజెంట్లు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గద్వాల నుండి ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ బంగి రంగారావు, లియఫీ ప్రెసిడెంట్ ఆనంద్,సెక్రటరి మురళి కృష్ణ, కోశాధికారి దేవేందర్,ఏజెంట్ సి. వెంకటన్న వారి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. హైదరాబాద్ లియాఫీ డివిజన్ కల్పించిన గొప్ప మానవతా సహాయం 25,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఏజెంట్ దరెప్ప భార్యకు గద్వాల లియఫీ నాయకులు ఈ సందర్భంగా అందజేశారు.

## అడ్డాకులలో ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు




**అడ్డాకుల ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో సోమవారం వీరశైవ లింగాయత్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మ బసవేశ్వర 893వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు మరియు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా కె రాజేందర్, శివ కుమార్, ప్రవీణ్, శ్రీశైలం, వేఘనాథ్, కొండ జగదీశ్వర్, యాదయ్య, రామలింగం, జగదీశ్వర్, పూజారి రాజేష్ తదితరులు పాల్గొని బసవేశ్వరుడి బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. బసవేశ్వరుడు సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.

## బోర్ పెడుతుండగా స్టాటర్ కరెంటు షాక్ తగిలి వ్యక్తిమృతి..

**మహమ్మదాబాద్/గండీడ్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** బోరు పెడుతుండగా స్టార్టర్ షాక్ తగిలి మృతి చెందిన ఘటన,గండీడ్ మండలంలోని,పెద్దవార్వాల్ గ్రామంలో చోటుచేసుకుంది.మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాలప్రకారం..గండేడ్ మండలంలోని,పెద్దవార్వల్ గ్రామానికి చెందిన,గొల్ల రాములు 61,రోజు మాదిరిగానే ఆదివారంనాడు మధ్యాహ్నంపూట తన పొలానికి వెళ్లి బోరుమోటర్ పెడుతుండగా,స్టాటార్ కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.కొడుకు గొల్ల కాసిం ఫిరాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేనున్నదని.ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## చంద్రబాబు నాయుడు వందేళ్లు చల్లగా ఉండాలి

**- సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం**



**తూప్రాన్ ఏప్రిల్ 20(జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహించినట్లు జిల్లా అడుహక్కు కమిటీ సభ్యులు అశోక్ తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వందేళ్లు చల్లగా ఉండాలని సాయిబాబా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

### టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన

# పెద్దాపూర్ సర్పంచ్ మనిషా బాలరాజ్ గౌడ్

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**
**- టీజీఐఐసీ కార్పొరేషన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ గ్రామం సర్పంచ్ మనిషా బాలరాజ్ గౌడ్, టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

వార్డు మెంబర్లకు కాంగ్రెస్ పార్టీ కలువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు మెంబర్లు పత్తి అనసూయ, బండరాజు, పడకండి శ్రీకాంత్ , పెద్దాపూర్ గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్, నరహరి, రంగని శివకుమార్ ,రంగని కిరణ్ గౌడ్, చక్రపాణి, నల్ల రమేష్, వడ్ల నిరంజన్ ,అలివాద అరుణ్ ,ఎండి అశ్వక్, సల్మాన్ ,మక్సుద్ ,ఎం రవి, అఖిలేష్ గౌడ్ ,రాకేష్ గౌడ్, అంతం , సంతోష్ ,శ్రావణ్ కుమార్, హరి ప్రసాద్ ,రంగని మల్లేశం ,సార సతీష్ కుమార్, మిగతావారు బిఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ తోపాజి అనంత కిషన్ , సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి , సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ , మాజీ బ్లాక్ అధ్యక్షుడు మగ్దూం పటేల్ , కంబాలపల్లి భారతమ్మ బాబు, ఆంజనేయులు ,పెద్దాపూర్ ఉపసర్పంచ్ సందీప్, గ్రామ అధ్యక్షుడు బండ అరుణ్, బిక్షపతి, కొమరయ్య మరియు మిగతావారు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన బండి శివరాంరెడ్డి



**నారాయణపేట, ఏప్రిల్ 20 (జనంసాక్షి):** భానుడి భగభగలకు జిల్లా కేంద్రం విలవిలలాడుతున్న వేళ, నిప్పులు చెరిగే ఎండను సైతం లెక్కచేయకుండా రహ దారులపై విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల దాహార్తిని తీర్చేందుకు మానవత్వం స్పందించి సోమవారం వీర సావర్కర్ చౌరస్తా వద్ద 15వ వార్డు కౌన్సిలర్ బండి రాజే శ్వరి శివరాం రెడ్డి తన మిత్ర బృందంతో కలిసి పోలీసుల కు చల్లని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి తన ఉదారత ను చాటుకున్నారు.ప్రజా రక్షణ కోసం ఎండలో శ్రమిస్తు న్న పోలీసుల కష్టాన్ని గుర్తిం చి, వారికి సంఘీభావంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్ట డం పట్ల టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతల కోసం నిరంతరం పరితపించే పోలీసులకు ప్రజల నుంచి లభించే ఇలాంటి ఆత్మీయ పలకరింపులు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నా రు. ప్రజలు-పోలీసుల మధ్య ఈ తరహా సమన్వయం సామాజిక బంధాలను మరిం త బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లా డుతూ, తీవ్రమైన ఉక్కపోత తో సతమతమవుతున్న సిబ్బందికి ఈ మజ్జిగ పంపిణీ గొప్ప ఊరటనిచ్చిందని, తమ సేవలను గుర్తించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ మాజీ చైర్మన్ జయప్రకాష్ రెడ్డి, జయ ప్రకాశ్, మంద్రే రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల హక్కులను కాపాడుకోవాలి




**ఇటిక్యాల ఏప్రిల్ 20 (జనంసాక్షి):** బాలల హక్కులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల గ్రామస్తులకు సూచించారు. సోమవారం ఇటిక్యాల మండలం మొగలిరాల చెరువు గ్రామస్తులతో సమావేశమైన ఆమె బాలలు స్వేచ్ఛ వాతావరణంలో పెరగాలని, బాల కార్మికులకు నిర్బంధంగా కాకుండా స్వేచ్ఛగా చదువుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చిన్న వయస్సు నుండి లక్ష్యం దిశగా విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని, బాల్యవివాహాలు చేయడం వలన కలిగే నష్టాలను గ్రామస్తులకు ఆమె వివరించారు. సామాజిక మాధ్యమాలకు పిల్లలు అలవాటు లేకుండా చూడాలని, పనిచేసే చోట మహిళలు లైంగిక వేధింపులకు గురైనట్లయితే 100 లేదా 1098 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ నవీన్, సర్పంచ్ సోమేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

**మహబూబ్‌నగర్ అర్బన్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** బసవేశ్వర జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి సోమవారం జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు బసవేశ్వరుని జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో జీవించిన మహానుభావుడని, సమానత్వం, మానవత్వం, నీతి, ధర్మాలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా సమాజాన్ని ఒక కుటుంబంలా చూడాలనే ఆయన ఆలోచనలు నేటికీ ఎంతో అనుసరనీయమని ఆమె అన్నారు. బసవేశ్వరుడు చూపిన మార్గంలో మనం అందరం కలిసి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# చదువుల పండగ సందర్భంగా ప్రతిభా పోటీలు

**నారాయణపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవా రం మండల స్థాయి చదువు ల పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు.చదువుల పండుగ అనేది కేవలం పోటీ కాదు,విద్యార్థు లలో దాగి ఉన్న సృజనాత్మక తను, నైపుణ్యాలను వెలికి తీసే వేదిక అన్నారు. ప్రతిభా పోటీల్లోమండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో మన మండల పేరు నిలబెట్టాలన్నారు. పుస్తకా లతో పాటు ఆటలు, పాట లు, చిత్రలేఖనం, వక్తృత్వం వంటి అంశాల్లో రాణించడమే సంపూర్ణ విద్య అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు సమిష్టిగా కృషి చేస్తే ప్రతి విద్యార్థి విజేతే అని పేర్కొన్నారు.ఈ పోటీలు మూడో తరగతి నుండి ఏడో తరగతి వరకు నిర్వహించడం జరిగిం దనీ తెలిపారు. మండలం లోని వివిధ పాఠశాలల తెలుగు ఆంగ్లము గణితము, క్విజ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి చదువుల పండుగ 2.0 కి ఎంపిక చేశారు.ప్రథమ బహు మతి పొందిన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి పోటీ లో పాల్గొనాలనిఎంపికైన విద్యార్థులకు ఎంఈఓ బాలాజీ చేతుల మీదుగా బహుమతులు



అందజేశారు.విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా ఎంఈఓ అభినందిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి, జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ , వివిధప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు అనురాధ,భీమే శ్వరి సునీత కృష్ణారెడ్డి రాజేశ్వరి,పవన్ ,అర్చన, శ్రీకాంత్ ,నర్సింలు,డిఆర్పిలు స్వామి, భీమప్ప ,శ్రీనివాస్ ఎమ్మార్పీలు బాలకృష్ణప్ప, వెంకటేష్, చిన్న నరసింహులు, రాజేష్ ,చంద్రకాంత్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫసల్‌వాదిలో వైభవంగా మహమ్మేరు దేవాలయ ఆద్యశిలాస్థాపనోత్సవం...

**- పూజా కార్యక్రమాలలో పాల్గొన్న నీలం మధు..**



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** సంగారెడ్డి నియోజకవర్గం ఫసల్‌వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ప్రాంగణం సోమవారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని, పీఠాధిపతులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి దివ్య పర్యవేక్షణలో అత్యంత అరుదైన 'మహమ్మేరు దేవాలయ' నిర్మాణానికి ఆద్యశిలాస్థాపనోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్న ఈ ఉత్సవాలు వేద మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 8:01 గంటలకు గణపతి పూజ, గురుపూజతో ఉత్సవాలు అంకురార్పణ. అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా నిర్వహించిన శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణంతో ఆ ప్రాంతమంతా భక్తి భావాన్ని నింపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుణ్యాహవాచనం, వాస్తుపూజ, నవకుంభ ఆవాహనము, పంచశిలా సంస్కారం మరియు అఘోర హోమం వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రీయంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మహేశ్వర సిద్ధాంతి మాట్లాడుతూ, భూమి పూజ నుండి శిఖర ప్రతిష్ఠ వరకు అత్యంత కచ్చితమైన ధర్మశాస్త్ర ప్రమాణాలతో ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆద్యశిలలపై భక్తులు స్వయంగా బీజాక్షరాలు లిఖించడం ద్వారా వారి వంశాభివృద్ధి జరుగుతుందని, పంచ మహాపాపాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆయన ఆకాంక్షించారు. సాయంత్రం వేళల్లో అమ్మవారి గర్భాలయ ప్రవేశం, ఆద్యశిలాస్థాపన (పంచశిలేష్టికాన్యాసం) వంటి ప్రధాన ఘట్టాలు జరగనున్నాయి. ఈ చారిత్రాత్మక నిర్మాణానికి దేవాలయ స్థపతులు శ్రీ జి. సుబ్రహ్మణ్యం, ఎస్. సెంథిల్ హేమంతాచార్యులు తమ నైపుణ్యాన్ని అందిస్తున్నారు. ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొంటున్న నీలం మధు కు ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ మహత్తర కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నప్రసాద వితరణ తీర్థప్రసాదాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# సమసమాజానికి మార్గదర్శి బసవేశ్వరుడు : ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :**

సమానత్వం, సామాజిక న్యాయం, మహిళలకు గౌరవస్థానం కల్పించడం వంటి మహోన్నత సిద్ధాంతాలతో సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు శ్రీ బసవేశ్వరుడు అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. కుల వివక్షను నిర్మూలించి సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా ఆయన బసవేశ్వరుడిని కొనియాడారు. బసవ జయంతి సందర్భంగా సంగారెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలోని బైపాస్ వద్ద ఉన్న బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా విద్యుత్ కార్యాలయం ఎదుట ఉన్న బసవేశ్వర విగ్రహానికి కూడా పూలమాల వేసి గౌరవ నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విజేందర్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

**నర్సాపూర్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశమై, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు విద్యా ప్రమాణాలపై చర్చించారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, పరిశుభ్రత వంటి అంశాలను స్వయంగా పరిశీలించి, అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు పాఠశాల అభివృద్ధికి మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించి పాఠశాలలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహప్రవేశం,
# సిసి రోడ్డుకు భూమి పూజ





**గట్టు,ఏప్రిల్ 20 (జనంసాక్షి);** గట్టు మండలం మల్లంపల్లి గ్రామము నందు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం, ఉపాధి హామీ పథకం నందు సీసీ రోడ్ల నిర్మాణ కార్యక్రమంకు గౌరవ మాజీ ఎంపీపీ విజయ్ విజయ్ కుమార్ విచ్చేసి పనులను ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ బంగారమ్మ, ఉప సర్పంచ్ ఎం తిమ్మప్ప, కొండాపురం సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, అంతంపల్లె సర్పంచ్ శంకరమ్మ, దానయ్య,ముచ్చోని పల్లి సర్పంచ్ కె వీరేష్, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర గౌడ్ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# వృద్ధులకు అండగా నిలవడం మన కర్తవ్యం

**- సామాజిక సేవలో ఆత్మసంతృప్తి కలుగుతుంది**

**- వృద్ధులకు బియ్యం వితరణ చేసిన మాజీ మంత్రి**

**వనపర్తి రూరల్, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** చౌడేశ్వరి మాత వృద్ధాశ్రమానికి సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తరపున రెండు క్వింటాళ్ల బియ్యాన్ని నందిమల్ల అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.... మాజీ మంత్రి గతంలో వృద్ధాశ్రమానికి ఐదేండ్లు అల్పాహారం, భోజనం అందించారని అన్నారు. ఇటీవలే ఆశ్రమం నిర్వాహకులు ఎస్ రాము తమకు సహాయం అందించాలని కోరగా స్పందించిన మాజీ మంత్రి బియ్యం వితరణ చేస్తూ ఇతరత్రా అవసరాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం పరంజ్యోతి, సూర్యవంశం గిరి, స్టార్ రహీం, సునీల్ వాల్మీకి, గౌడ్ నాయక్, కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**- ఎం.ఎ.రషీద్**



**నారాయణపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి):** మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మైనారిటీ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. సంక్షేమ వారోత్సవాలలో భాగంగా సోమవారం నారాయణపేటలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్నానాల గదులు మరుగుదొడ్లు తనకి చేశారు. ఈ ఎపి సెట్ క్రాష్ కోర్స్ విద్యార్థులతో మాట్లాడి వంటగది ప్రాంగణాన్ని పరిశీ లించారు.మరుగుదొడ్లతో సహా ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ జగదీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర వసతి గృహం తనిఖీ



**రాజోలి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని రాజోలి ఎంపీడీఓ ఎండీ అబ్దుల్ సయ్యద్ ఖాన్, తహసీల్దార్ రామ్మోహన్ అన్నారు. సోమవారం రాజోలి మండల కేంద్రంలోని ప్రజాపాలనలో భాగంగా సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వంటగదిని పరిసరాలను మధ్యాహ్నం భోజనాన్ని నిశితంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అల్పాహారం అందుతుందని, హాస్టల్ వసతులు సరిగ్గా ఉన్నాయా, ఉపాధ్యాయులు విద్య బోధన పనితీరు, విద్యాబోధనపై పలు అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందవలసిన పౌష్టిక ఆహారం సరిగ్గా అందించకపోయినా, విద్యార్థుల పట్ల దురుసుగా అసభ్యంగా ప్రవర్తించొద్దని, అలా ఎవరైనా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



ఇటిక్యాల, ఏప్రిల్ 20 (జనంసాక్షి): అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మునగాల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు పవిత్ర రెడ్డి ఇంటి నిర్మాణంకై గ్రామ సర్పంచ్ కొప్పుల ప్రభాకర్ రెడ్డి భూమి పూజ చేశారు. ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకుగాను అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం అందజేసిన నిధులతో ఇంటి నిర్మాణంను నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు రాజుకుమార్ రెడ్డి , మాలన్ బి,సత్యమ్మ నాయకులు సూర్యకాంతరెడ్డి, ఇబ్రహీం లో ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి విరాళం అందజేత

**- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**



వెల్దండ ఏప్రిల్ 20 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెనకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ సభ్యులు, సందర్భంగా స్పందించిన ఆయన కమిటీ సభ్యుల సూచన మేరకు ఆలయ నిర్మాణం కోసం 51000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆలయ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కున పాండు వార్డ్ మెంబర్ శేఖర్,ఆనంద్, నీరాజన్ బలరాం ,జగిలి ఆనంద్ ,గోరటి భరత్ ,డేవిడ్, రాజు, చందరమౌళి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,సంజీవ,చిన్న,సుధాకర్ ,కిరణ్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ ప్రత్యేక పూజలు



మల్దకల్, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : అక్షయ తృతీయ సందర్భంగా సోమవారం ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.ఉదయం దేవాలయంలో వాల్మీకి పూజారులు అర్చకులు పంచామృతాభిషేకము మంగళహారతులు నివేదన నిర్వహించారు.అనంతరం మల్దకల్ గ్రామంలోని దశమి కట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి గ్రామ ప్రముఖులు గ్రామస్తులు భక్తులు కలిసి దేవాలయంలో చందా పుస్తకాలను పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటి విరాళం ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు రూ.3,33,333 లక్షలు విరాళం ప్రకటించారు. అలాగే అర్చకులు మధుసూదనాచారి 10,000 విరాళం ఇవ్వనున్నట్లు తెలిపారు.రిటైర్డ్ సిఐ దేవాలయ సందర్శన గతంలో మల్దకల్ మండల ఎస్సైగా పనిచేసి హైదరాబాదులో సిఐగా పనిచేసే రిటైర్డ్ అయిన గంగయ్య కుటుంబ సమేతంగా శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకోగా వారికి ఆలయ చైర్మన్ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. అక్షయ తృతీయ సందర్భంగా దేవాలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# విద్యార్థి దశలో అన్ని విషయాల పట్ల అవగాహన.



అయిజ ఏప్రిల్ 20 (జనంసాక్షి): సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై విద్యార్థులకు ఇప్పటినుండి అవగాహన కల్పిస్తున్నట్లు అయిజ పట్టణ ప్రభుత్వ బిసి బాలుర హాస్టల్ వార్డెన్ ఈశ్వర్ తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు ఖాళీ సమయంలో వివిధ అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ, జీవన విధానంపై చదువు, భవిష్యత్తులో చేయాల్సిన వివిధ రకాల పనులపై వారికి మనోధైర్యాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. వసతి గృహంలో 105 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని, సంక్షేమ వారోత్సవాలో భాగంగా వంట గది, స్టోర్ రూమ్, పరిశుభ్రత నిర్వాహణ చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా వన జీవి రామయ్య కిచెన్ గార్డెన్ లో పుంటి కూర, తోట కూర, వంకాయలు సేకరించడం తదితర అంశాలు ఆరోగ్యపరంగా విద్యార్థులకు ఇది అత్యంత ప్రధానమని తెలిపారు . ఈ ఆకు కూరలను గ్రీన్ కాప్ విద్యార్థుల బృందశీ సహకారం తో మాకు మేమే స్వయంగా సేంద్రియ ఎరువుల తో పండించుకుంటమని వార్డెన్ ఈశ్వర్ తెలిపారు. ప్రతి విద్యార్థులు ఇప్పటినుండి ఈ కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండడం చాలా మంచిదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# పొద్దుతిరుగుడు పంట కొనుగోలు చేయాలి

**- సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్**



బెజ్జంకి,ఏప్రిల్ 20, (జనంసాక్షి) : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం సీపీఎం పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ,పొద్దుతిరుగుడు పంట కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.సిద్దిపేట జిల్లాకు కేటాయించిన కొనుగోలు కోటా పూర్తయిందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం కొనుగోళ్లు నిలిపివేయడం అన్యాయమని అన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వందల ఎకరాల్లో పొద్దుతిరుగుడు సాగు చేశారని,ప్రస్తుతం కొంతమేర పంట మాత్రమే మార్కెట్‌కు తీసుకువచ్చారని చెప్పారు.ఇంకా పెద్ద ఎత్తున పంట కోత దశలో ఉండగా,మండలంలో దాదాపు 8 వేల క్వింటాళ్ల పొద్దుతిరుగుడు పంట కొనుగోలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.ఇప్పటికే తమ వాటా పూర్తయిందని చెప్పి కేంద్ర ప్రభుత్వం కొనుగోళ్ల నుంచి తప్పుకోవడం సరైంది కాదని విమర్శించారు.వెంటనే జిల్లా అధికారులు ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,కొనుగోళ్ల పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చివరి గింజ వరకు పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేయాలని సీపీఎం పార్టీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను వివరించగా,వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య,బోనగిరి లింగం,అలాగే వివిధ గ్రామాల పొద్దుతిరుగుడు రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మంపల్లి - చిన్న చెల్మెడ రోడ్డుకు మహర్దశ

**- రూ.కోటి 65 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం**

**- ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**



మునిపల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : గత కొన్ని సంవత్సరాలుగా కంకర తేలిన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి, చిన్న చల్మెడ గ్రామాలకు వెళ్లే రోడ్డు ప్రయాణికు లకు ఇబ్బందిగా ఉండేది. దీంతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి రూ. కోటి 65 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేశారు. సోమవారం రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరు సుధాకర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఖమ్మం పల్లి ,చిన్న చెల్మెడ రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతల మయంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో రూ. కోటి 65 లక్షలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్డు పూర్తి అయితే రెండు గ్రామాల ప్రయాణికులకు బాధలు తప్పినట్టేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, చిన్న చెల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి, సీనియర్ మండల నాయకులు టి. సంగన్న, మక్బూల్ పటేల్, రసూల్ పటేల్, రుద్ర కృష్ణ , గుడ్డు పటేల్, తాజా మాజీ ఎంపీటీసీ పాండు, ఖమ్మంపల్లి సర్పంచు గుజ్జరి పాండు, గోవులారం సర్పంచ్ మల్లేశం, రేగోటి నరేష్ కుమార్, ప్రభు గౌడ్, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాచారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ బైరా మానస



బెజ్జంకి,ఏప్రిల్ 20, (జనంసాక్షి) : మండలంలోని దాచారం గ్రామంలో సోమవారం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బైరా మనసారాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బైరా మనసా మాట్లాడుతూ రైతుపండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది అని,గ్రామ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు అనీ అన్నారు.తాలు,మట్టి పెళ్లలు లేకుండా,17 శాతం లోపు తేమ ఉండేలా ధాన్యాన్ని ఆరబెట్టి కేంద్రానికి తీసుకురావాలి అనీ అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టోకెన్ పద్ధతిలో పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తాం అనీ అన్నారు.ధాన్యం సొమ్ము 48 గంటల్లో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది అని తెలిపారు.గ్రామ పంచాయతీ తరపున కొనుగోలు కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిల్వేరు శ్రీనివాస్ రెడ్డి,రైతు సంఘాల నాయకుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఉప సర్పంచ్,దీటి బాలనర్స్,వార్డు సభ్యులు,ఐకేపీ అధికారులు,రైతు సంఘం నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**- దళారుల వ్యవస్థ నుంచి రైతులను కాపాడందుకు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయి**

**కొల్చారం, ఏప్రిల్ 20, (జనంసాక్షి):** దళారుల వ్యవస్థ నుంచి రైతులను కాపాడేందుకు కొనుగోలు కేంద్రాలు పనిచేసస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండలంలోని వరిగుంతం సీతారాం తండా సంగాయిపేట రంగంపేట్ పైతర లలో వారిదాన్యం కొనుగోళ్ల కేంద్రాళ్ళను తహసీల్దార్ శ్రీనివాసచారి ఎంపీడీఓ రఫీక్ ఉన్నిసా బేగం ఆయా గ్రామల సర్పంచుల తో కలిసి ప్రారంభిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతుధర ఏ గ్రేడ్ ధర 2389 రూపాయలు బి గ్రేడ్ ధర 2369 రూపాయలు చెల్లించటం జరుగుతుందన్నారు. రైతులందరు కొనుగోళ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత సీజనలో సంచులు లేకుండా కాంటలు లేకుండా హడావుడిగా ప్రారంభించడంతో రైతాంగం ఇబ్బందులపాలయ్యారన్నారు. ఈ సీజన్లో అధికారులందరు సామన్ వ్యయంతో ఉండి రైతులకు ఇబ్బందులు లేకుండా తూకం వేయాలాన్నారు. ఎక్కడైనా అవసరమైతే మాసహకారం తీసుకోవాలన్నారు. సంగాయి పేటలో రైతుసంఘం బిల్డింగ్ మంజూరు చేయించడం జారిగిందన్నారు. అలాగే యమ్ యస్ సుభాష్ రెడ్డి తన నిధుల నుండి 8 లక్షలు మంజూరు చేశారని త్వరగాతినా పనులు పూర్తిచేయాలన్నారు. జోగిపేట మెదక్ రోడ్ విస్తరణకు నిధులు అయ్యాయని టెండర్ ప్రక్రియా కొనసాగుతుందాన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండలబి ఆర్ యస్ పార్టీ యువత అధ్యక్షులు కొనాపూర్ సంతోష్ రావు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పైతర గ్రామ సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి, పుట్లగల్ల మోహన్, రమావత్కమిలి



మోహన్,పుర్ర కాంతమ్మ ప్రభాకర్ అరిగే స్వర్ణలత విజయ్ కుమార్, దొడ్ల ఆంజనేయులు బి ఆర్ యస్ పార్టీ ముఖ్యనాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, సోసైటీ చైర్మెన్ లు చిన్నారాపు ప్రభాకర్, వెంకట్రామ్ రెడ్డి, మాజీ సర్పంచు లుఅక్కంగారి శ్రీధర్ గౌడ్, మురలిగౌడ్,మల్లేశం, కరెంట్ రాజగౌడ్, మాజీ జడ్ పి టి సి శ్రీనివాస్ రెడ్డి,సోసైటీ సెక్రటరీ లు చిన్నారాపు రాములు, నవీన్ సోసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీలాపూర్‌లో ఘనంగా మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు

**బెజ్జంకి,ఏప్రిల్ 20,(జనంసాక్షి):** మండలంలోని చీలాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం సర్పంచ్ శానగొండ స్వరూప భాస్కరా చారి ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర(బసవన్న) 893వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శానగొండ స్వరూప మాట్లాడుతూ,తత్వవేత్త, సామాజిక సంస్కర్త అయిన బసవన్న సమానత్వం,సత్యం,న్యాయం వంటి విలువలను సమాజానికి బోధించిన మహానుభావుడని అన్నారు. కష్టపడి




పనిచేయడమే నిజమైన భక్తి అనే ఆయన సందేశం నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల,మత భేదాలకు అతీతంగా సమానత్వం,మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయన ఆశయాలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మెర లక్ష్మారెడ్డి,వార్డ్ మెంబర్ కొంకటి రాములు,అమరాజు మహిపాల్,లింగబలిజ కులస్తులు, పవాడి నాగయ్య,టేకుమల్ల రాజేశం,పవాడి నాగరాజు, పవాడి ఉమేష్,పవాడి రమేష్,పవాడి హర్షవర్ధన్, పవాడి చరణ్,కాంగ్రెస్ నాయకులు శానగొండ శరత్ కుమార్,బండిపెల్లి శ్రీకాంత్,అమరాజు నవీన్,కొంకటి శ్రీనివాస్,బండ కుమార్,కొంకటి రాజు,పాము వీరేశం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో ఆదర్శంగా నిలుస్తున్న వైద్యుడు




**నంగునూరు, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** ప్రముఖ దంత వైద్యుడు శ్రీనివాస నాయక్ సేవా దృక్పథంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని వెంకటాపూర్ సర్పంచ్ రేకులపల్లి సంతోష్ రెడ్డి ప్రశంసించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో సోమవారం సిద్ధిపేటకు చెందిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యుడు శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 300 మందికి దంత పరీక్షలు నిర్వహించారు. దంత సంరక్షణకు అవసరమైన సలహాలు సూచనలు అందించి ఉచితంగా మందులను అందించారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి రేకులపల్లి సంతోష్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సందర్భంగా సర్పంచ్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ దంత వైద్య నిపుణుడు శ్రీనివాస నాయక్ తన సొంత మండలం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. దీనిలో భాగంగానే నంగునూరు మండలం వెంకటాపూర్ లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా గ్రామస్తులు దంత వైద్య నిపుణుడు శ్రీనివాస నాయక్ తో పాటు, ఇతర వైద్యులను సన్మానించారు. వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, ఫిరదౌస్ మిన్హాజ్, నితిన్, సమీర్, సౌజన్య రోగులకు దంత పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగాబట్టు రామరాజు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి

**- కలెక్టర్ ప్రతిమ సింగ్**



**మెదక్ ఏప్రిల్ 20 (జనంసాక్షి):** పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల మైనారిటీ బాలికల పాఠశాల, మరియు వసతి గృహమును మెదక్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి రాధిక భూపతి రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ఉపాధ్యాయునులతో కలిసి లిజిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు , పారిశుద్ధ్యం మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని లికలెక్టర్‌లి సమగ్రంగా తనిఖీ చేశారు. వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అదే విధంగా, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలలను పరిశీలించి, మరుగుదొడ్లకు డోర్ల మరమ్మత్తుల పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఇందిరమ్మ ఇండ్లు

**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**



**తూప్రాన్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఉపయోగపడతాయని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు మండలంలోని కోనాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశానికి వచ్చిన సందర్భంగా మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంద్రమైన్లు ఇవ్వడానికి అధికారులు గుర్తిస్తారని అన్నారు. పేదల సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించడానికి అధికారులు కృషి చేస్తారని అన్నారు ఈ సందర్భంగా ప్రవీణ్ నిర్మించిన ఇంటిని ఆయన ప్రారంభించారు కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి సర్పంచ్ మన్నే కళ్యాణ్ వార్డు సభ్యులు తదితరులు పుర ప్రముఖులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు సంఘం ప్రహరి నిర్మాణానికి భూమి పూజ



**చేర్యాల ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మండలంలోని ఆకునూరు గ్రామ మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, కుల సంఘం సభ్యులు కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులునూనె శేఖర్, తాటికొండ శేఖర్ యాదవ్, సోషల్ మీడియా వారియర్ తోకల వెంకటేష్ యాదవ్, కుల సంఘం పెద్దలు జంగిటి మల్లయ్య, వెలగల రఘువీర్, పుప్పాల మహేందర్, బీర రాములు, పాల రాజయ్య, పాల రామయ్య, వెలుగల శ్రీధర్, వెలగల ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగురుపీఠం భక్తులకు మినరల్ వాటర్ అందిస్తాం

**- గురుపీఠం చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్**



**శివ్వంపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి):** గూడూరు గ్రామంలో వెలసిన శ్రీగురుపీఠం మహా క్షేత్రాన్ని వచ్చే భక్తులందరికీ ఇకపై మినరల్ వాటర్ ను అందించనున్నట్లు శ్రీగురుపీఠం ట్రస్టు ఫౌండర్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం శ్రీ గురు ఫిఠం ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ పిల్టర్ ను సోమవారం శివకుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తో కలిసి లంచానంగా ప్రారంభించారు. ఈసందర్బంగా జరిగిన సమావేశం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ గురుఫిఠం లో కొలువైన శ్రీగురుమూర్తుల దర్శనానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు ఇక్కడికి వస్తారన్నారు. శ్రీదత్తాత్రేయ మహాస్వామి, అలాగే షిరిడి సాయిబాబా దేవత మూర్తులు ఆశీర్వాదంతో నీటి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచులు బ్యాగరి నర్సయ్య, రాజీపేట వెంకటేశ్వర్,ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యంకుమార్ గౌడ్, వేద పండితులు శాస్త్రుల వామన శర్మ, జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజ్యం భిక్షపతి యాదవ్, అడ్మినిస్ట్రేషన్ వింగ్ కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## జన గణన శిక్షణను పరిశీలించిన తహసీల్దార్



**శివ్వంపేట ఏప్రిల్ 20(జనంసాక్షి) :** మండల కేంద్రమైన శివ్వంపేటలో 2027 జనగణన కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న స్పెల్ 1 అధికారుల శిక్షణ కేంద్రాన్ని సోమవారం స్థానిక తహసీల్దార్ కమలాద్రి సందర్శించి, పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ ట్రైనర్‌ల ద్వారా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోని సరైన డేటా సేకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొనగా వీరికి ఫీల్డ్ ట్రెయినర్స్‌గా వరగంటి సంతోష్ కుమార్, ఆంజనేయులు వ్యవహరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సాపూర్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** నర్సాపూర్ మండల పరిధిలోని కాజీపేట గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి రైతులు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యత పరిమాణం కలిగిన వరి ధాన్యంకు ఈ గ్రేట్ ధాన్యం కు 2389/ రూపాయలు సాధారణ రకం 2369/రూపాయలు మద్దతు ధర లభిస్తుందని సూచించారు. రైతులందరూ కొనుగోలు సెంటర్ లోనే ధాన్యం అమ్మాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ ఐ సిద్ధిరాం రెడ్డి, మండల వ్యవసాయ అధికారి దీపిక, సర్పంచ్ యాద గౌడ్,ఏపిఎం సంగమేశ్వర్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కుంగ్ పూ ఎంతో అవసరం

**- కుంగ్ పూ డయాగ్నస్టిక్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్**




**నర్సాపూర్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** ఆత్మరక్షణకు కుంఫు ఎంతో అవసరమని మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ అన్నారు నర్సాపూర్ పట్టణంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ , వైస్ చైర్మన్ బుచ్చేస్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన డయాగ్నస్టిక్ సెంటర్ , కుంగ్ ఫూ శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో అవసరమని అన్నారు. అలాగే యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించే కుంగ్ ఫూ వంటి క్రీడలను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతే సమాజ మార్పుకు ఊపిరి- మొగుడంపల్లిలో ఘనంగా రక్తదాన శిబిరం



**మొగుడంపల్లి, ఏప్రిల్ 20(జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మొగుడంపల్లి మండల కేంద్రంలో సామాజిక చైతన్యం వెల్లివిరిసింది. అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి యువత నుండి విశేష స్పందన లభించింది. సమాజ సేవలో యువత ముందడుగు అనే నినాదంతో వందలాది మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని, ఆయన ఆశయాలు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన కలలు కన్న సమసమాజ స్థాపన జరగాలంటే యువత కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం, మరణపు అంచుల్లో ఉన్న ముగ్గురి ప్రాణాలను కాపాడగలదు. సమాజ సేవలో భాగస్వాములు కావడమే అంబేద్కర్ గారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి యువకులు ఉత్సాహంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువతకు స్థానిక నాయకులు, సామాజికవేత్తలు అభినందనలు తెలిపి, ప్రశంసా పత్రాలను అందజేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నరు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**నంగునూరు ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేలపల్లి యాదగిరి అన్నారు. సోమవారం రోజు మండల పరిధిలోని ముండ్రాయి, రాజ గోపాల్ పేట, పాలమకుల, జెపి తండా,ధర్గపల్లి గట్లమల్యాల,నాగరాజపల్లితోపాటు నర్మెటగ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నంగునూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తేమశాతం లేకుండా రైతులు ధాన్యాన్ని అరబెట్టాలని తెలిపారు. ఇది రైతు ప్రభుత్వం అని ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రైతులు పండించిన సన్నవడ్లకు 500 రూ. బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. తొందర పడి రైతులు ధన్యాన్ని దళరులకు అమ్మి మోసపోవద్దని కోరారు .ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి గీత, ఏపీఎం శ్రీనివాస్, ఏఈవో రేఖ, పాక్స్ కార్యదర్శి రాజేందర్, సర్పంచులు, చేర్యాల వాణి రాధ కృష్ణ , అవుదొడ్డి స్రవంతి, పోతరబోయిన ఓజాలు, ముక్కెర లింగం, ఇంగ నరేష్,మాలోతు రజిత రమేష్, పెంబర్ల శైలజ రమేష్, శనిగరం స్వాతి బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గాండ్ల రమేష్, రంగు రజిత అశోక్,బస్వారాజ్ రాములు,గంగుల రవి,సందేబోయిన తిరిపతి, గొట్టం రంగా రెడ్డి,చంద్రం,మాజీ సర్పంచులు,, రవీంద్ర చారి,చేర్యాల బాలయ్య,రాగుల కనకయ్య, ఖానాపూర్ ఉపసర్పంచ్ ఘనపూర్ రమేష్, కొమ్మరాజుల ఐలయ్య, మోతె కాని కనకయ్య, వెంకటేష్,మహిళా సభ్యులు, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ఆకస్మిక పర్యటన డిప్యూటీ డిఈ పంచాయతీరాజ్ అమరేశ్వర్



**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** ప్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా మెదక్ మైనార్టీ రెసిడెన్షియల్ మెదక్ గర్ల్స్ -1 కళాశాలను మెదక్ జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్, ఆకస్మిక పర్యటన చేసి డిప్యూటీ డిఈ పంచాయతీరాజ్ అమరేశ్వర కళాశాలను శానిటరీ,హైజిన్ టాయిలెట్స్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ క్లీనింగ్ పట్ల మరియు పిల్లలకు అందిస్తున్న భోజనం వారితో పాటుగా కలిసి చేసి సంతృప్తి చెందారు.

## మనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం

**మెదక్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పట్నం నాగరాణి దశరథ్ ఆధ్వరంలో ఇందిరమ్మ ఇళ్ల ఓపెనింగ్ చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఆనంద్ హౌసింగ్ ఏ డి యాదగిరి ఏయ్ విద్యాసాగర్ , పంచాయతీ కార్యదర్శి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పట్నం శేఖర్ మరియు, గ్రామపాలక వర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి భూపతి నర్సింలు రజనీకాంత్ స్వామి రవి రామస్వామి యేసయ్య బాలరాజు అహ్మద్ రాజయ్య సతీష్ వెంకట్రామ్ రెడ్డి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## గాగిల్లాపూర్ గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ



**బెజ్జంకి, ఏప్రిల్ 20,( జనంసాక్షి) :** మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో సోమవారం పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూరు శాసనసభ్యులు,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రల జానకి రాజు,ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మలు,ఆలయ ప్రధాన అర్చకుడితో కలిసి పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సకాలంలో జమ .. గ్రామాల్లో గృహ శోభ



**పాపన్నపేట, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరుతుంది. వివిధ గ్రామాల్లో చేపడుతున్న ఇండ్ల నిర్మాణాల పనులు చివరి దశకు చేరుకుంటున్నాయి. సోమవారం డాక్య తండాలో లబ్ధిదారులు గుగ్లోత్ రేణుక బాయ్ గృహప్రవేశ వేడుక నిర్వహించారు. బిల్లులు సకాలంలో ఖాతాలో జమవుతున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. దీంతో గ్రామాల్లో నూతన గృహ శోభ సంతరించుకుంటుంది. కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణువర్ధన్,తహశీల్దార్ సతీష్ కుమార్,హౌసింగ్ ఏఈ అరుణ్ ప్రసాద్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి మౌనిక,సర్పంచ్ స్వప్న హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ సభ్యుల కోసం దరఖాస్తులు సమర్పించిన బిఆర్ఎస్ అభ్యర్థులు

మెదక్ ఏప్రిల్ 20 (జనంసాక్షి) : మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కో-ఆప్షన్ సభ్యుల పదవులకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ తరఫున నలుగురు అభ్యర్థులు సోమవారం దరఖాస్తులు సమర్పించారు.వంజరి జయరాజ్, మెంగాని.విజయలక్ష్మి,నౌషిన్, ఫాజిల్,తదితరులు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,సురేందర్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజ నేయులు, కౌన్సిలర్ల సమక్షంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి తమ దరఖాస్తులను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున గౌడ్, సురేందర్ గౌడ్ మాట్లాడుతూ..త్వరలో జరగబోయే మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు ఉన్న అభ్యర్థులను గెలిపించాలని కౌన్సిలర్లను కోరారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మెదక్ పట్టణంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతినేలా అధికార పార్టీ వ్యవహరిస్తోందని ఆరోపించిన వారు, బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావిస్తారని తెలిపారు. కౌన్సిలర్లకు నిర్మాణాత్మక సూచనలు అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.32 మంది కౌన్సిలర్లు తమ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ విప్‌కు విరుద్ధంగా



వ్యవహరించిన వారిపై మున్సిపల్ సిడిఎంఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇటీవల పార్టీ మారిన కౌన్సిలర్లను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కో-కన్వీనర్ గడ్డమీది. కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, జుబేర్ అహ్మద్, సోహెల్, దీపక్ కుమార్,మాజీ కౌన్సిలర్లు కొట్టాల విశ్వం,మాయ మల్లేశం, విజయలక్ష్మి,నాయకులు సాయి కుమార్, శ్రీను నాయక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి

**- జిల్లా అధ్యక్షులు యాదగిరి పిలుపు**

కొల్చారం, ఏప్రిల్ 20 (జనంసాక్షి) : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి కాంగోటి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి పట్లోరి లు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాదగిరి, వెంకట్ రామ్ రెడ్డిలు విద్యా సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న దన్నారు. విద్య అందరికీ సమానంగా అంద కుండా విధానాలు రూపొందిస్తున్నారు అని



ఆవేదనవ్యక్తంచేశారు.విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిధులను కేటాయించడం లేదని ,వందలాది ప్రభుత్వ పాఠశాల మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నదని వాపోయారు. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వ బడుల పరిరక్షణ కోసం, విద్య అందరికీ సమానంగా అందడం కోసం, విద్య ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని నైబర్హుడ్ కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎం కోదండ రాం హాజరుకానున్నారు."నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అను అంశంపై విద్యాపరిరక్షణ కమిటీ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ గారు, "తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం ,పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు" అనే అంశంపై ఆంధ్ర జ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్ విద్యా సదస్సులో ప్రసంగించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య, హీరా లాల్, రాజేంద్ర ప్రసాద్, నజీరుద్దీన్, అల్వాల రమేష్, సంగీత ,ఉపాధ్యాయ దర్శిని మాజీ సంపాదకులు శశిధర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సాయి బాబా, నసీరుద్దీన్, మంగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఇందిరమ్మ నూతన గృహాలను ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి....



పెద్ద శంకరంపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి) : పేదింటి ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ గొట్టిముక్కుల మక్త లక్ష్మాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన గృహాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడంతో పాటు గృహాలు నిర్మించుకోవడానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్. సంగమేశ్వర్. ఆయా గ్రామాల సర్పంచులు రాజేశ్వరి సుభాష్. రవీందర్. స్వప్న శ్రీనివాస్. కుంట సుజాత రాములు. ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందు ధర్మం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- అంబాత్రేయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీఆదిత్య పరాశ్రీ స్వామి**



చేర్యాల ఏప్రిల్ 20 (జనంసాక్షి): చేర్యాల పట్టణంలో హిందూ సమ్మేళనం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబాత్రేయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామివారు పాల్గొన్నారు. ముందుగా చేర్యాల పట్టణంలో ఊరేగింపుగా బయలుదేరి పట్టణంలో కాళ్యాణి గార్డెన్ లో ఏర్పాటు చేసిన వేదికకు వచ్చారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి మాట్లాడుతూ హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు హిందుత్వం కోసం ముందుకు రావాలని, హిందుత్వం అనేది కొన్ని వేల సంవత్సరాల నుండి అఖండ భారతంలో ఎందరో దండయాత్రలు చేసిన తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూ వస్తుందని, ముఖ్యంగా హిందుత్వ రక్షణ కోసం ఎందరో మునులు, ఋషులు, నాగ సాధువులు, పీఠాధిపతులు, ఎందరో మహానుభావులు పాటుపడుతున్నారు. హిందుత్వం అనేది ఒక మతం కాదని మనిషి జీవితంలో నుండి పుట్టిన ఒక విధానమని, ప్రస్తుత సమాజంలో వింత పోకడలకు పోయి హిందుత్వా మనుగడకు ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని అలాంటి వారు ఇకనైనా మేలుకొని హిందుత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. ఇతర మతాల వారు మన మతాన్ని మన విధానాన్ని గౌరవిస్తే హిందువులు ఇతర మతాలను గౌరవించడంలో తప్పు లేదని, అలా కాదని హిందువులు ఇతర మతాలను గౌరవించడం లేదా అనుసరించడం అంటే మనం మనుకూడని ప్రశ్నార్థకం అవుతుందని తెలిపారు. హిందువులు పార్టీలకు అతీతంగా హిందూ ధర్మం కోసం పాటుపడవలసిన అవసరం, ఆవశ్యకత ఉందని దానికోసం చిన్న పెద్ద ముసలి ముతక అందరూ ఎవరికి తోచిన రీతిలో వారు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

# బసవేశ్వరునికి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు



మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 20 (జనంసాక్షి): వృత్తిని దైవకార్యంగా భావించి కష్టపడి పనిచేయటమే నిజమైన దేశభక్తి అని బసవన్న గారి సందేశం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తరఫున నిర్వహించిన బసవేశ్వర 893 వ జయంతోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాది అని తెలిపారు. మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తి అనే బసవన్న గారి సందేశం నేటికీ కాలానుగుణ ఔచిత్యాన్ని చాటి చెబుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మెదక్ జిల్లా .లింగాయత్ సమాజం అధ్యక్షుడు లింగన్న గారి మల్లప్ప, గౌరవ అధ్యక్షులు పి.డి ఆనందం, జిల్లా జనరల్ సెక్రెటరీ వీరేశం, కోశాధికారి ప్రభు కుమార్, శెట్టి శ్రీకాంత్, తప్ప నత్తటి సందీప్ కుమార్ తదితరులు వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు టార్పాలిన్ కవర్‌లు అందుబాటులో ఉంచాలి

**- కలెక్టర్ హైమావతి**



కోహెడ ఏప్రిల్ 20 (జనంసాక్షి):- వరి ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్ కవర్ లు అందు బాటులో ఉంచాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమ వారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఐకెపి వరి ధాన్యం కొనుగోలు నిర్వాహకులతో మాట్లాడుతూ టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే రైతులకు ప్యాడి క్లీనర్ లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం ఎప్పటికప్పుడు తేమ శాతం పరిశీలించి, తేమ తక్కువగా ఉన్న ధాన్యం తూకం వేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులున్నారు.

# సదాశివపేట మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల నామినేషన్లు దాఖలు



సదాశివపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి): సదాశివపేట మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల పదవులకు అభ్యర్థులు టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు: మునిపల్లి సత్యనారాయణ మున్సిపల్ మాజీ చైర్మన్, సదాశివపేట ,మహమ్మద్ రహమత్ , సుల్తానా,ఎగమామిడి అనంతమ్మ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి కలిసి పని చేయాలని అభ్యర్థులను అభినందించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రాంరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్పర్సన్ రేణుక చిరు, పట్టణ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.